ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 28.12.2024 సమయం : 1.10 గంటలు

1. మాజీ ప్రధానమంత్రి డాక్టర్. మన్మోహన్ సింగ్ కి యావత్ దేశం కడసారి కన్నీటి వీడ్కోలు పలికింది. కొత్త ఢిల్లీలోని నిగమ్ బోద్ ఘాట్ లో కొద్ది సేపటి క్రితం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తయ్యాయి.
2. ఫార్ముల ఈ-రేసు కేసులో జనవరి 7న విచారణకు రావాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావుకు, కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ నోటీసులు ఇచ్చింది.
3. మాజీ మంత్రి, సీఎల్పీ నాయకుడు పి.జనార్ధన్ రెడ్డి 17వ వర్ధంతి ఈ రోజు జరుపుకుంటున్నారు.
4. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన మనసులోని భావాలను దేశ విదేశాలలోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం రేపు ఉదయం ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

............................................................

**MANMOHAN FUNERAL**

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు యావత్ భారతదేశం కన్నీటి వీడ్కోలు పలికింది. కొత్త ఢిల్లీలోని నిగమ్ బోద్ ఘాట్ లో కొద్ది సేపటి క్రితం పూర్తి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. మొన్న ఎయిమ్స్ ఆసుప్రతిలో కన్నుమూసిన డాక్టర్ మన్మోహన్ పార్థీవ దేహాన్ని తొలుత వారి నివాసానికి, అనంతరం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి, ప్రజల సందర్శనకు వీలు కల్పించారు. ఈ ఉదయం అంతిమ యాత్ర కాంగ్రెస్

కార్యాలయం నుంచి బయలుదేరి నిగమ్ బోద్ ఘాట్ కు చేరుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జెపి నడ్డా, కిరణ్ రిజీజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోనియా గాంధి, రాహుల్ గాంధి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. NSD

**MAN KI BATH**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మనసులోని భావాలను దేశ విదేశాలలోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం రేపు ఉదయం ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ఆకాశవాణి లో ప్రతి నెలా ప్రసారమయ్యే కార్యక్రమంలో 117వ ఎపిసోడ్ అవుతుంది. ఈ కార్యక్రమాన్ని ఆకాశవాణి.... దూరదర్శన్ అన్ని ఛానళ్లు ... AIR న్యూస్ వెబ్‌సైట్.... News on air మొబైల్ యాప్‌లో ప్రసారం చేయబడుతుంది. హిందీ ప్రసారమైన వెంటనే ప్రాంతీయ భాషల్లో ఆకాశవాణి తెలుగు కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది. **NSD**

**CHARLAPALLY**

ఈ రోజు ప్రారంభం కావల్సిన చర్లపల్లి రై ల్వే స్టేషన్ టెర్మినల్ ప్రారంభోత్సవాన్ని వాయిదా వేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. తదుపరి ప్రారంభోత్సవ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలియచేసింది.

**APGVB**

తెలంగాణలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు చెందిన 493 శాఖలు 2025 జనవరి 1వ తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని టిజిబి ఛైర్మన్ వై.శోభా ప్రకటించారు. ఒక రాష్ట్రం ఒక రూరల్ బ్యాంక్ పేరుతో అన్ని రాష్ట్రాల్లోని గ్రామీణ

బ్యాంకింగ్ సేవలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం జరిగిందని ఆమె తెలిపారు. ఏపిజివిబి శాఖలకు చెందిన అన్ని శాఖల్లోని ఉద్యోగులు ఇకపై వారి ప్రస్తుత హోదాల్లోనే విలీనం చేసుకున్న సంస్థలో పని చేస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ విలీన ప్రక్రియ వల్ల నిర్వహణ సౌలభ్యం మెరుగుపడుతుందని టిజిబి మొత్తం వ్యాపారం 928 శాఖల్లో 70 వేల కోట్లను అధిగమించి విస్తరిస్తుందని పేర్కొన్నారు. PN

**SANKRANTHI RTC**

సంక్రాంతి పండగ రద్దీని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ఊళ్లకు వెళ్లే వారి కోసం 2 వేల 400 ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్లు ఏ పీ ఎస్ ఆర్టీసీ తెలిపింది. జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. రెగ్యులర్ బస్సులకు ఇవి అదనమని, ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీల్లేవనీ..రెగ్యులర్ ఛార్జీలే ఉంటాయని స్పష్టం చేసింది.

**TET HALL TICKETS**

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష ----టెట్ – 2024 హాల్ టికెట్లు విడుదల చేసినట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. డీఎస్సీ పరీక్షకు అర్హత పరీక్షగా ఉన్న టెట్ పరీక్షను వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 20 వరకూ కేటగిరీల వారీగా నిర్వహిస్తున్నారు. PN

**MANCHIRYALA**

మంచిర్యాల జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసి 76 కోట్ల 23 లక్షల నగదు రైతుల ఖాతాలలో జమ చేశామని ఆ జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. మొత్తం 61 వేల 452 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 18 వేల 82 మెట్రిక్ టన్ను ల సన్నరకం ధాన్యం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేసినట్లు తెలియజేశారు. **పీటీసీ, మంచిర్యాల**

**2025 HOLIDAYS**

2025 ఏడాదికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సెలవులను ఖరారు చేసింది. 27 సాధారణ, 23 ఐచ్ఛిక సెలవులు కలిపి మత్తం 50 సెలవులు ఉన్నాయి. వీటికి సంబంధి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిన్న సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. PN

**HYDERABAD BOOK FAIR**

హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆధ్వర్యంలో 37వ జాతీయ పుస్తక ప్రదర్శన ఎన్టీఆర్ స్టేడియంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి. కాగా, రేపటితో ఈ పుస్తక ప్రదర్శన ముగుస్తుంది. **PN**

**WEATHER UPDATE**

రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే 5 రోజులు ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రేపు, ఎల్లుండి కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ పడిపోతాయని చెప్పింది. ఉష్ణోగ్రతలు 18 నుంచి 27 డిగ్రీల మధ్య నమోదవుతాయని చెప్పింది. కాగా, తూర్పు, ఆగ్నేయ దిశలో చల్లని గాలులు వీస్తుండటంతో చలి తీవ్రత పెరగనుందని పేర్కొంది. PN

**KTR**

ఫార్ములా ఈ-రేసు కేసులో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావుకు, కేంద్ర దర్యాప్తు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్-ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొంది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ

మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి  కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్ కుమార్ కు, బీఎల్ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా PMLA కింద ఈడీ విచారణ చేస్తోంది. Desk

**వరంగల్**

రౌడీషీటర్ల ఆగడాలను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమీషనరేట్ లో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రస్తుత కేసుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల  కేసుల పురోగతి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ... పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,  మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పీటీసీ, వరంగల్

**సిరిసిల్లా సమగ్ర శిక్ష**

సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట  సమగ్ర శిక్ష ఉద్యోగులు  చేపట్టిన, రిలే దీక్షలు  ఈరోజు 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇప్ప పూల దేవేందర్ మాట్లాడుతూ... సమగ్ర శిక్షను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని, 18 రోజులుగా రిలేదీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. పీటీసీ, సిరిసిల్లా

**పులి సంచారం**

మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతం కొత్తగూడ మండలం కోనాపురం అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నదని అటవీ శాఖ అధికారులు గుర్తించారు. పులి సంచరిస్తున్నట్టు

భావిస్తున్న ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తామని అటవీ రేంజ్ అధికారి వజ్రహత్ తెలిపారు. రైతులు పొలం పనులకు వెళ్తున్న సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని డప్పు చప్పుళ్ళతో అధికారులు ప్రజలకు సూచించారు. **పీటీసీ, మహబుబాద్**

**నిర్మల్ నరసనలు**

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మాజీ సర్పంచులు గాంధీ విగ్రహాల వద్ద వినతి పత్రాలు ఉంచి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుక్కోల వినోద్ కుమార్ మాట్లాడుతూ.... ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. **పిటిసి నిర్మల్ జిల్లా**

**జనార్ధస్ రెడ్డి...**

మాజీ మంత్రి, సీఎల్పీ నాయకుడు పి.జనార్ధన్ రెడ్డి 17వ వర్ధంతి ఈ రోజు జరుపుకుంటున్నారు. ఖైరతాబాద్ చౌరస్తాలో లో పిజెఆర్ విగ్రహానికి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ.ఎంపీ వి. హనుమంతరావు, పలవురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. గాంధీ భవన్ లోనూ కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. SDP

**ఎన్సీసీ**

ఢిల్లీలోజరగనున్న 2025 గణతంత్ర దినోత్సవ పరేడ్ కు, రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని సునీత ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రెహనా ఇఫ్ఫత్, ఎన్ సి సి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నాల్ డేనియల్ లాట్ జెమ్ అభినందించారు. పీటీసీ, సిరిసిల్లా